


సోమవారం । 22 । ఏప్రిల్ । 2024    పేజీలు: 4

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి రేణుక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

హాలియా,ఏప్రిల్21(ప్రజా జ్యోతి) : అనుముల మండల పరిధిలోని కోరివేణి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరు కిరణ్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆదివారం గ్రామానికి విచ్చేసి శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి రేణుక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,దేప తిరుపతి రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్,మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక నరసింహ,కొంగరి రమణయ్య,పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు.





# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

భువనగిరి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): భువనగిరి కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్.. భువనగిరి గడ్డ పోరాటాలకు స్ఫూర్తి.. కష్ట నష్టాల్లో పేదలకు సేవలందించిన మీ బిడ్డ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి... తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మంత్రి పదవి తీసుకుంటానని చెప్పి నల్లగొండ పోరాట యోధుడు వెంకట్ రెడ్డి భూమికి మూరెడు లేని సన్నాసి... మంత్రి పదవికోసం కాకాపడుతున్నారని ఇవాళ రాజగోపాల్ రెడ్డిని విమర్శిస్తున్నాడు.. కోమటిరెడ్డి బ్రదర్స్ దొరగారి దొడ్లో దొరకు సారాలో సోడాపోసి రాజకీయాలలోకి రాలేదు.. రక్తాన్ని చెమటగా మార్చి.. భుజాలు కాయలు కాసేలా మూడు రంగుల జెండాను మోసి రాజకీయాల్లో పైకి వచ్చారు.. నాతో పాటు ఎవరికైనా ముఖ్యమంత్రి పదవికి అర్హత ఉందంటే .. అది కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికే ఉంది..

అధిష్టానం ఆదేశాల ప్రకారం నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా.. ముఖ్యమంత్రి పదవిని నేను ఎప్పుడూ బాధ్యతతో చూసానే తప్ప.. అహంకారంతో చూడలేదు.. ముఖ్యమంత్రి కాకముందు కలిసినట్టే.. ఇప్పుడూ ప్రజల్ని కలిస్తూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాం.. కమ్యూనిస్టు సోదరులకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా... మనమంతా కలిసి బీఆరెస్, బీజేపీలను బొంద పెట్టాలి.. కాంగ్రెస్ ను ఓడించాలని కేసీఆర్ అంటుండు... ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన దుర్మార్గుడు కేసీఆర్.. పోటీ పరీక్షలు నిర్వహించకుండా నిరుద్యోగుల ఉసురు తీసుకున్న వ్యక్తి కేసీఆర్.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు భర్తీ చేసాం.. 30 వేల ఉద్యోగాల వివరాలు ఇస్తాం.. దమ్ముంటే భువనగిరి సెంటర్ లో చర్చకు రావాలి.. ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు కాంగ్రెస్ ను ఓడించాలా? రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించి నందుకు కాంగ్రెస్ ను ఓడించాలా? 40లక్షల కుటుంబాలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నందుకు ..మిగతా 2లో

# దేశ అభివృద్ధికై బిజెపికి ఓటేయండి

**దేశ అభివృద్ధికై బిజెపికి ఓటేయండి**
**బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**
**బిజెపి సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు**
**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): దేశం అన్ని రంగాల్లో అభివృద్ధికై బిజెపి పార్టీకి ఓటేయలని భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కోరారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కర్నాటి ఫంక్షన్ హాల్లో శివారెడ్డి గూడెం నుండి మోహర దామోదర్ రెడ్డి వారాల లచ్చిరెడ్డి మో డు పూరి రాజారాం రెడ్డి సీత శ్రీనివాస్ వార్డు సభ్యులు మొద్దు ప్రశాంత్ రెడ్డి ముద్దగొని శంకర్ వారాల మల్లారెడ్డి రేవనపల్లి నుండి జనార్ధన్ గోస్కొండ నుంచి దేవేందర్ గౌడ్ ఆలాగే 50 మంది నాయకులు భువనగిరి బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బిజెపి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

# రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు

**-కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే**
**-భారతదేశంలో ఇండియా కోటమే గెలవనుంది**
**-నల్గొండ పార్లమెంట్ స్థానం అత్యధిక మెజారిటీతో గెలవనుంది**
**-జూన్ 9న భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు..ఉత్తమ్**
**-హుజూర్ నగర్ నియోజకర్గంలో లక్ష మెజారిటీతో రఘువీర్ కానుక**
**-కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటది**
**-ఎంపీగా గెలిచి అందరికీ అందుబాటులో ఉంటు అభివృద్ధికి పాటుపడతా..రఘువీర్**
**-కెసిఆర్ 10 సంవత్సరాలు మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేశాడు.. జానారెడ్డి**
**సీపిఐ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు**
**-ఎన్నికల సన్నాహక సమావేశంలో భారీగా హాజరైన కార్యకర్తలు అభిమానులు**



హుజూర్ నగర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి పోటీ చేస్తున్న అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతూ అవుతున్నాయని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో రాజీవ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సమావేశానికి నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి,మిర్యాలగూడ ..మిగతా 2లో

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్‌ను ఓడించాలా.. పదేళ్లలో ఒక్కరికి కూడా కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇవ్వలేదు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది.. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకు కాంగ్రెస్ ను ఓడించాలా? వంద రోజుల్లో పేదల సంక్షేమానికి ఇన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకెళుతుంటే.. పదే పదే ప్రభుత్వం పడిపోతదని కేసీఆర్ అంటుండు.. ఇదేమైనా ఫుల్ బాటిలా పడిపోవడానికి... ప్రభుత్వం పడిపోతదని ఎవరైనా మాట్లాడితే ఉరికించి కొడతాం.. రాష్ట్ర అవతరణను తప్పు పట్టిన బీజేపీ కి ఓట్లు అడిగే అర్హత లేదు.. భువనగిరిలో క్యామను ముందు పెట్టి వెనక బూర ఊదుతుండు కేసీఆర్.. గొల్ల కురుమలను కేసీఆర్ మోసం చేస్తుండు.. వెనక గూడుపుఠాని నడుపుతుండ్రు... రాజగోపాల్, వెంకట్ రెడ్డి భువనగిరికి డబుల్ ఇంజన్... చామల కిరణ్ ను 3లక్షల



మెజారిటీతో గెలిపించండి.. మూసీని ప్రక్షాళన చేసి మూసీ మురికి నుంచి విముక్తి చేసే బాధ్యత నాది.. గంధమల్ల, బ్రాహ్మణ వెల్లం, ఎస్ఎల్బీసీ పూర్తి చేసే బాధ్యత నాది.. నల్లగొండ ఫ్లోరైడ్ పాపం ఎవరిది.. మీది కాదా? ఎస్ఎల్బీసీని పూర్తి చేయకుండా జాప్యం చేసి తాగునీరు అందకుండా చేసింది మీరు కాదా? చామల కిరణ్ ను గెలిపిస్తే భువనగిరిని ట్రిపుల్ ఇంజన్ లా అభివృద్ధి చేస్తారు.. చామల



కిరణ్ ను గెలిపించండి.. యదాద్రిని మళ్లీ యాదగిరిగుట్టగా మార్చుకుందాం.. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా మాట ఇస్తున్నా... పంద్రాగస్టు లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత నాది.. వచ్చే పంటకు రూ.500 బోనస్ అందించే బాధ్యత నాది..

# రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థుల డిపాజిట్ గల్లంతు

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే బత్తుల లక్మరెడ్డి, మాజీమంత్రి కుందూరు జానా రెడ్డి,కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు నల్గొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీ నాయకులను ,కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ధైర్యంగా నిలబడిన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భారతదేశం యొక్క దశ,దిశ ను నిర్ణయించేవి ఎన్నికలు అని పార్లమెంట్ ఎన్నికల తర్వాత బరాస పార్టీ అడ్రస్ లేకుండా పోతుందనీ104 సీట్ల నుంచి 39 సీట్లు బారసకు ఇప్పుడు వచ్చినాయి. ఎంపీ ఎన్నికల తరువాత బారస పార్టీకి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారాన్నారు. ఎంపీ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి కి దేశంలోని అత్యదిక మెజారిటీ రావాలని కోరుతున్నట్లు తెలిపారు. సీపీఐ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఇస్తున్నందుకు ధన్యవాదాలు మొన్న జరిగిన సమావేశంలో145 మంది ఎంపీ లను సెస్పెండ్ చేశారు కేంద్రంలో మరొకసారి బీజేపీ వస్తే భారతదేశం ప్రమాదంలో పడుతుంది తొలి విడత జరిగిన పోలింగ్ లో స్పష్టమైన మెజారిటీ వస్తుందనీ ఇండియా కూటమిలో రాహుల్ జూన్ 9 న ప్రధానిగా ఎన్నిక కాబోతున్నాడు. బారస,బీజేపీ ఎంపీ అభ్యర్థులకు డిపాజిట్లు దక్కవు. రైల్వే,రహదారులపై



పార్లమెంట్ లో నావంతుగా కృషి చేసాను. రాష్ట్రంలో ఎంపీ ఎన్నికల్లో సీపీఐ పార్టీ మద్దతు తెలిపినందుకు ప్రత్యేక ధన్యవాదాలు మీరు మా కుటుంబం సభ్యులు, మీ కోసం మేము పని చేస్తాము హుజుర్ నగర్, కోదాడ నియోజకవర్గ ములను దేశంలోని ఆదర్శంగా తీర్చుదిద్దుతా 2160 ఇండ్ల నిర్మాణం కు 78 కోట్లు మంజూరు చేసినా హుజుర్ నగర్ నియోజకవర్గ ములో ప్రతి లిఫ్ట్ ద్వారా నీళ్లు అందిస్తా 7000 కొనుగోలు కేంద్రాల ధాన్యం కొనుగోలు చేస్తున్నాము గడిచిన 4 నెలల సమయం లో హుజుర్ నగర్ నియోజకవర్గముకు అధిక నిధులు తెచ్చాను మేము క్రికెట్ టీం లెక్క ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్నాము కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినాడు ఆయన కాలంలో కూలిపోయిన్ది కేసీఆర్ పిచ్చి మాటలు మానుకోవాలి ఎలక్షన్ అయిపోయిన తర్వాత మిగిలి పోయిన పనులు పూర్తి చేస్తాను. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ నల్గొండ కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట సీపీఐ, కాంగ్రెస్ కలిస్తే ఇంకో పార్టీ కి ఛాన్స్ ఉందా బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తూ,మతాల మధ్య చిచ్చు పెడుతోంది ప్రాచీన,మధ్యయుగ కాలంలో జరిగిన ఘోర సంఘటనలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో మోడీ మీద కేసులు ఉంటే కొట్టేసుకున్నాడు ప్రతిపక్ష నాయకులు మీద దాడులు జరుగుతున్నాయి రాహుల్ గాంధీ సామాన్య మనిషి రాహుల్ గాంధీ పప్పు కాదు వజ్రం లాంటి వారు.కరువు వచ్చేంది కేసీఆర్ వల్ల కేసీఆర్ ప్రభుత్వం లో స్వేచ్ఛ లేదు కేసీఆర్ ఇంకా



భ్రమలో ఉన్నాడు పార్టీ బతకాలి అంటే సిద్ధాంతం ఉండాలి.. బారసకు సిద్ధాంతం లేదు ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ కి,కాంగ్రెస్ పార్టీ కి మధ్య పోటీ ఉంది. ఎంపీ అభ్యర్థి గా నేను నిలబటం అదృష్టం గా భావిస్తూన్న 20 రోజులు మన మ్యానిఫెస్టోను ప్రజలలోకి తీసుక వెళ్ళాలి హుజుర్ నగర్ నియోజకవర్గ మును నుంచి లక్ష మెజారిటీ రావడం పెద్ద లెక్క కాదు 24 వ తారుకున నామినేషన్ వేస్తున్న మీ అందరూ రావాలని కోరుతున్న ఎంపీ గా గెలిచిన తరవాత అందుబాటులో ఉండి అభివృద్ధి కోసం పాటు పడుతాను ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య, బంధువుల వేధింపులు తాళ లేక వ్యక్తి ఆత్మహత్య

మిర్యాలగూడ, ఏప్రిల్ 21, ( ప్రజా జ్యోతి ): భార్య, బామ్మర్ది,సడ్డకుని వేధింపులు తాళలేక వ్యక్తి ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మిర్యాలగూడ మండలంలోని( బి ) అన్నారం గ్రామపంచాయతీ ఆవాస గ్రామమైన గద్దగూడు తండాలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై కే.నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గద్దగూడ తండా కు చెందిన మృతుడు ఇస్లావత్ బాలాజీ (30) వృత్తిరీత్యా కూలి, శనివారం రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోనే ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, అతని మృతికిభార్య సైదమ్మ,బామ్మర్ది రాముడు, సడ్డకుడు కిరణ్ ల వేధింపులే కారణం అంటూ మృతుని తండ్రి ఇస్లావత్ హట్టి ఫిర్యాదు చేశారని తెలిపారు. గత కొంతకాలంగా వారు తన కుమారుడిని అనేక రకాలుగా వేధిస్తూ దాడికి పాల్పడుతున్నారని కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నారని తండ్రి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఆర్థిక సాయం అందజేత

హాలియా,ఏప్రిల్21(ప్రజా జ్యోతి) : అనుముల మండల పరిధిలోని హాలియా మున్సిపాలిటీలో నివసించే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సోషల్ మీడియా సహాయకుడు చింతలచెరువు శ్రీను మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో



మరణించిన విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆదివారం నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి(సాగర్) మండల. వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,ప్రభావతి సంజీవరెడ్డి,బుర్రి రాంరెడ్డి,గడ్డం సజ్జన్, కూన్ రెడ్డి సంతోష్ రెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి,తెరా అఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పయనీర్ హైబ్రిడ్ వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని వంకమామిడి గ్రామంలో కోర్టేవా అగ్రి సైన్స్ ఆధ్వర్యంలో రైతులకు పయనీర్ హైబ్రిడ్ 27 పి37 వరి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పయనీర్ కంపెనీ టిఎస్



ఎం.రవళి మాట్లాడుతూ ఎకరానికి 6 కిలోల విత్తనాలు వాడుకొని సాగులో మెలకువలు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చు అని పయనీర్ 27 పి 37 వాతావరణంలో పరిస్థితులను తట్టుకొని పొడవాటు గొలుసులు ప్రతి ఒక్క గింజ కూడా పాలు పోసుకొని తాలు లేకుండా ప్రకాశవంతమైన దాన్యం వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండి ఆర్ మహేష్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికై బిజెపికి ఓటేయండి

**మొదటి పేజీ తరువాయి...**



ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బూర నర్సయ్య మాట్లాడుతూ బిజెపి పార్టీతోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని అన్నారు. అలాగే పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సూర్కంటి రంగారెడ్డి,జిల్లా కార్యదర్శి యెన్నం శివకుమార్ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి మండల పట్టణ శాఖ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్,డబ్బింగ్ కార్ సాహెష్, ప్రధాన కార్యదర్శులు బైరు వెంకటేష్ గౌడ్, నాయకులు గంజి బసవలింగం, పల్లెకాడి బసవయ్య, నోముల గణేష్, బండిరాల సుశీల, చీరాల లింగయ్య, తండ రమేష్, సైదగాని స్వామి, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గెలుపు కోసమై కృషి చేయాలి

తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) : బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని తుర్కపల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడు కానుగంటి భాస్కర్ యాదవ్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల



కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మోర నర్సయ్య గౌడ్ గెలుపు కోసం కృషి చేయాలని ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు. 23 తేదీ రోజున ఆయన నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి వెళ్లి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి భాను శ్రీకాంత్ నాయక్, ఉపాధ్యక్షుడు దుబ్బాల దీపక్ రెడ్డి, జి శ్రీనివాస్, ఏ కనకరాజు, బోయిన కృష్ణ, మండల నాయకులు వేణు, కార్యదర్శి భాను ప్రసాద్, సురేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

# దమ్ముంటే చర్చకు రావాలి

**మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్**



మిర్యాలగూడ, ఏప్రిల్ 21,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుపై తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, బహిరంగచర్చకు తాను సిద్ధమంటూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ సవాల్ విసిరారు. ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భాస్కర్ రావు పదేళ్ల పదవీ కాలంలో అవినీతి. అక్రమాల్లో మునిగి తేలారని ఆయన ఆరోపించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో, నియోజకవర్గంలో తన బినామీలకే పనులు, కాంట్రాక్టులు ఇచ్చారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ తో అక్రమాలకు పాల్పడిన భాస్కర్ రావుపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గం లో గత పది సంవత్సరాల నుంచి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పే భాస్కర్ రావు బహిరంగ చర్చకు రావాలని స్కైలాబ్ నాయక్ అన్నారు. భాస్కర్ రావు పలువురి ఫోన్ ట్యాపింగ్ చేయించి అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించారు. మిర్యాలగూడలో రజక నాయకులు, వ్యాపారస్తులు, అధికారులు సుమారు 150 మంది ఫోన్ టాపింగ్ చేసి బెదిరించి అక్రమాలకు పాల్పడ్డారని స్కైలాబ్ నాయక్ ఆరోపించారు. ఫోన్ టాపింగ్ తో ఒక డివిజన్ స్థాయి అధికారిని బెదిరించి పనుల చేయించుకున్నారని, ఒక రైస్ మిల్లర్ ను బెదిరించి రూ 2 కోట్లు తీసుకున్నారని ఆరోపించారు. బినామీ కాంట్రాక్టుతో కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. మిర్యాలగూడలో 10 సంవత్సరాల నుంచి గుట్కా, ఇసుక, కంకర మాఫియాలకు మద్దతిచ్చి కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. ప్రభుత్వ భూములున్న చోట వెంచర్లు చేసినది నిజం కాదా అని అన్నారు.వైదేహి వెంచర్ లో ప్రభుత్వ భూమి ఉన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఒక బీసీ నాయకుడిని బెదిరించి సంతకాలు పెట్టించుకున్న విషయం వాస్తవం కాదా అని స్కైలాబ్ నాయక్ ప్రశ్నించారు. మిర్యాలగూడ అభివృద్ధికి మాజీ సిఎం కెసిఆర్ ఏమి చేశారని మిర్యాలగూడలో ఓట్లు అడగటానికి వస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలు కెసిఆర్ ను నిలదీయాలని కోరారు. రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్కైలాబ్ నాయక్ కోరారు. కేంద్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

## కాంగ్రెస్‌లో భారీ చేరికలు




తుంగతుర్తి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని మానాపురం గ్రామ సర్పంచ్ తో పాటు మద్దిరాల మండలం ఎంపీపీ భర్త గుడ్ల వెంకన్న తో పాటు పలువురు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో గుడ్ల వెంకన్న. తీగల వెంకన్న,మొడెం వెంకన్న, మానాపురం సర్పంచ్ బానోత్ సోమేశ్ తో పాటు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## జేఎస్పీ, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి వినూత్న ప్రచారం



నార్కట్ పల్లి ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి) తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక లోక్సభ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని, నందనం, బోగారం, మాందాపురం తుమ్మల గూడెం రామన్నపేట ప్రాంతాల్లో జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి , భువనగిరి ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి పురం సంతోష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి 2014. ప్రస్తుత బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ 2019లో ప్రస్తుతనల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇల్లు ఎంపీలుగా భువనగిరి పార్లమెంటులో ప్రజలకు సేవ చేశారు. రెండుసార్లు రెడ్డిలు, ఒకసారి బిసినీ ఎంపీగా గెలిపించారు. ఈ ఒక్క సారి 2024లో బహుజన బిడ్డనైన నన్ను ఆశీర్వదించి గలరని, బహుజన బిడ్డను నన్ను ఆశీర్వదించి ఎంపీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



మునగాల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని కలుకోవ గ్రామం లో రామాలయంలో నూతనంగా ఏర్పరిచిన సీతారామచంద్రస్వామి హనుమాన్ జీవద్వజ సంభాశిఖర గణపతి సుబ్రహ్మణ్యస్వామి ద్వారపాలక విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే నల్లమాధ ఉత్తమ్ పద్మావతి రెడ్డి. అనంతరం రామాలయంలోని నూతన విగ్రహాలను దర్శించుకున్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య మోతి మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మండల అధికార ప్రతినిధి వేనపల్లి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి విజయ్, ఆలయ చైర్మన్ జూకూరు అంజయ్య, గ్రామ సర్పంచ్ కొంపల్లి సుజాత వీరబాబు, ఎంపీటీసీ ఘర్నాభవాని నరసింహారావు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస శంకర్ దొంగరి అప్పారావు సిద్దుల మోహన్రావు జూకుంట నిరంజన్ పనస సింహాద్రి కుడుముల వీరయ్య కుడుముల వెంకటేశ్వర్లు చిర్ర శ్రీను ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



మునగాల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో నేడు సాయంత్రం నాలుగు గంటలకు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం కలదు అని మండల అధ్యక్షులు తొగరు రమేష్ తెలిపారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే గొల్ల మల్లయ్య యాదవ్ పార్లమెంటు ఎన్నికల సమన్వయకర్త కటికం సత్యయ గౌడ్ విచ్చేయుచున్నారని, కావున ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు ఎంపీటీసీలు, సింగిల్విండో చైర్మన్లు, డైరెక్టర్లు మాజీ సర్పంచులు ,పార్టీ సీనియర్ నాయకులు వివిధ హోదాలలో ఉన్న పెద్దలందరూ తప్పకుండా హాజరు కావాలని ఆయన అన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల కాంగ్రెస్ నాయకులు**

పాలక వీడు, ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి):రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హుజుర్నగర్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై పాలకీడు మండలం కల్మెట్ తండా గ్రానికి చెందిన బి ఆర్ యస్ నాయకుడు భూక్యా చరణ్ నాయక్ ఆదివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్ వి సుబ్బారావు, ఎంపీపీ భూక్యా గోపాల్, జడ్పీటీసీ మోతిలాల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమం లో భూక్యా శోభన్, భూక్యా నాగరాజు భూక్యా సైదా భూక్యా రాము జిల్లా కార్యదర్శి బానోత్ సైదా పాల్గొన్నారు.



## ఘనంగా చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు

నార్కట్ పల్లి ఏప్రిల్ 20( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తధానంతరం ఆయనను జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్రెడ్డి కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ, చిన్న నారాయణపురం మాజీ సర్పంచ్ కొత్త నరసింహ యాదవ్, ఉప సర్పంచ్ జంగిలి అనిత మల్లేష్ యాదవ్, యానాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మండల జడ్పిటిసి కాంగ్రెస్ పార్టీలో చేరిక



నాగారం ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి: నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి కడియం ఇందిరా పరమేశ్వర్ ఆదివారం తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ఆరు గారెంటీలతో రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేస్తున్నారని ఆశీస్సులతో మునుగోడు శాసనసభ్యులు

బో నగిరి పార్లమెంట్ కన్వీనర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మునుగోడు క్యాంప్ ఆఫీసులో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తనవంతు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట జాజుల వీరయ్య, కొమురెల్లి, ఉపేందర్, శ్యాంసుందర్, యాదగిరి, శ్రీనివాస్, వెంకన్న తదితరులు ఉన్నారు.

## నేరేడుచర్లలో ఘనంగా గరుడ స్తంభం వేడుకలు

**పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు చిన్న వెంక రెడ్డి దంపతులు...**



నేరేడుచర్ల ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండలం లో ఆదివారం రోజున గరుడ స్తంభ వేడుకలు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలో వేద పండితులు పూజలు జరిపించగా నిలువత్తు గరుడ స్తంభాన్ని నిలబెట్టారు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు గరుడ స్తంభ వేడుకలో చిన్న వెంక రెడ్డి దంపతులు సీనియర్ నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు

## ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలి

**సూర్యాపేట పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ.**




సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న మాదిగలకు ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వనందుకు, టి పి సి సి అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని ఖండించడం జరుగుతుందని,జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడిస్తామని, మాదిగల ఆగ్రహం ఎలా ఉంటుందో చూపిస్తామని,కాంగ్రెస్ నాయకులని మాదిగ వాడల్లోకి రాకుండా అడ్డుకుంటామని,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ ఒక ప్రకటనలో తెలియజేశారు.సార్వత్రిక లోక్ సభ ఎన్నికలలో తెలంగాణలో ఉండే మూడు ఎస్సీ రిజర్వేషన్ల సీట్లను మాదిగ లకు కేటాయించనందుకు మాదిగ ల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జాతీయ నాయకులు చిన్న శ్రీరాములు మాదిగ, రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ, కునుకుంట్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ,రూరల్ మండల అధ్యక్షుడు తాటిపాముల నవీన్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, కొండేటి గోపి మాదిగ,సిరపంగి నవీన్ మాదిగ,నాయకులు బోడ శ్రీరాములు మాదిగ,ధైద వెంకన్న మాదిగ,దాసరి వెంకన్న మాదిగ, పుట్టల మల్లేష్ మాదిగ,ములకలపల్లి మల్లేష్ మాదిగ,గ్యార కనకయ్య మాదిగ, సిరపంగి లింగస్వామి మాదిగ ములుగురి రాజు మాదిగ, ధైద శీను మాదిగ,చింత మధు మాదిగ, చింత సాంబయ్య మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ క్యాన్లను పంపిణీ చేసిన మధుకర్ గౌడ్



తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి ): తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ కి వాటర్ క్యాన్లను గ్రామానికి చెందిన యువకుడు తునికి మధుకర్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు గ్రామపంచాయతీకి వాటర్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరా బోయిన కనకరాజు ,రసాలు ఐలేష్ యాదవ్, మల్లె పోయిన సాయి, మల్లేష్, లక్ష్మణ్, భాను, బండి, తదితరులు పాల్గొన్నారు

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

మిర్యాలగూడ, ఏప్రిల్ 21, ( ప్రజా జ్యోతి ): రైల్ నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మాడుగులపల్లి మండలం అభంగాపురంలో ఆదివారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అస్సాం రాష్ట్రం రంగోరహౌత్ జిల్లా, గొలాఘాట్ మండలం, రంగాగోర గ్రామానికి చెందిన కిరణ్ మిల్ (34) గా అతని వద్ద లభించిన ఆధార్ కార్డు ద్వారా వివరాలు లభించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# చత్తీస్‌ఘడ్‌లో జరిగింది ఎన్ కౌంటర్ కాదు... నరమేధం

**బూటకపు ఎన్ కౌంటర్ పై న్యాయ విచరణ జరిపించాలి**

**దళిత బహుజన శ్రామికులను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న డిమాండ్**

తుంగతుర్తి ఏప్రిల్ 21 ( ప్రజాజ్యోతి) : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో ఇటీవల జరిగింది ఎన్కౌంటర్ కాదని, అది నరమేధమని భద్రతా బలగాల కాల్పుల్లో గాయాలైన వారిని పట్టుకొని మరీ, క్రూరంగా హింసించి చంపారని అట్టి బూటకపు ఎన్కౌంటర్ పై న్యాయవిచరణ జరిపించాలని సిపియుఎస్ఐ పార్టీ దళిత బహుజన శ్రామిక విముక్తి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ వెంకన్న పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం అయినా ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.దేశంలోని ఖనిజ సంపదను బహుళ జాతి సంస్థలకు అప్పగించడం కోసమే నరహంతక బిజెపి మోడీ అమిత్ షాలు ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో దండకారణంలోకి వేలాది సోల్జర్స్ బలగాలను దింపి అమాయక ఆదివాసి బిడ్డలను నిర్బంధించి తీవ్రంగా హింసిస్తూ హత్యలు చేస్తుందని ఆరోపించారు. మరోపక్క మావోయిస్టు సభ్యులు పార్టీ అంతర్గత సమాచారం కొరకు చిత్రహింసలు పెట్టి కాల్చి చంపి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ ఎదురు కాల్పుల్లో మావోయిస్టు ఎన్కౌంటర్ అంటూ కట్టుకథలు అల్లుతున్నారని మండిపడ్డారు.హిడ్మా ఆపరేషన్ అంటూ ఒక విప్లవ కారుడి కోసం వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని ఇన్ ఫార్మర్ వ్యవస్థకు, పోలీస్ వ్యవస్థకు ఖర్చు చేస్తూ వృధా చేస్తున్నారన్నారు.నిజంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పాటుపడాలనే తపన పాలకవర్గాలకు ఉన్నట్లయితే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని సూచించారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందించేది పోయి,పేదల అభివృద్ధి ముఖ్యం కాదు కేవలం విప్లవకారులని అంతం చేయడమే ముఖ్యం అన్నట్లు మోడీ ప్రభుత్వం ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు.15 రోజుల్లో 70 మందిని ఎన్కౌంటర్ పేరిట హత్య చేశామని అమిత్ షా పత్రిక ముఖంగా ప్రకటించడం దేశ సమాజం గమనిస్తుందన్నారు.దేశంలో ఇంత శాతం విద్య,వైద్యం ఇంతమందికి ఉద్యోగాలు కల్పించామని 10 సంవత్సరాలలో చెప్పలేని మోడీ,అమిత్ షాలు ఆదివాసి బిడ్డల్ని 70 మందిని హత్య చేశామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు మతోన్మాద పాసిస్టు బిజెపి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. వెంటనే చత్తీస్ ఘడ్ అడవుల్లో తిష్టవేసి ఉన్న పోలీస్ బాలగాల కుంబింగ్ ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.అమాయక ఆదివాసీ బిడ్డల్ని భూటకపు ఎన్ కౌంటర్లో హత్య చేసిన



పోలీసులకు శిక్ష పడేలా సుప్రీంకోర్టు న్యాయ మూర్తిచే న్యాయ విచారణ జరిపించాలని కోరారు.చత్తిస్ ఘడ్ లో బూటకపు ఎన్ కౌంటర్లను అన్నీ విప్లవ శక్తులు, వామపక్షాలు విద్యార్థి,యువజన మహిళ మరియు విద్య వేత్తలు,మేధావులు, కవులు, కళాకారులు ముక్తకంఠంతో కండించాలని పిలుపునిచ్చారు.

## కార్యకర్తలను కాపాడుకుంటా

**మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**



తుంగతుర్తి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి): పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడిన తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల ఉపాధ్యక్షులు బొంకూరి మధు తో పాటు అనారోగ్యానికి గురైన అదే కాలానికి చెందిన బీఆర్ఎస్ కే వి నాయకులు బొంకూరి సైదులు ను స్థానిక నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీనిచ్చారు. అంతకుముందు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగిన తిరుమలగిరి మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు కందుకూరి రమేష్ కుమార్తె నవ్య శ్రీ- వీరయ్యల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య,నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,నాయకులు చెరుకు పరమేష్, మల్లెపాక వెంకన్న, తడకమల్ల రవికుమార్, కొండగడుపుల వెంకటేష్, నాగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరికి తరలిన తిరుమలగిరి మండల నాయకులు



తిరుమలగిరి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల కేంద్రం నుండి భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి సుమారు 100 వాహనాలతో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు ఇట్టి వాహనాల ర్యాలీని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమ్మిలాల్ మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్ మాజీ వైస్ ఎంపీపీ సుంకరి జనార్దన్ సోషల్ మీడియా ఇంచార్జ కందుకూరు లక్ష్మయ్య మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు బూతు ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## కె యన్ యమ్ డి సి లో అభ్యాసక పరిచయ కార్యక్రమం




మిర్యాలగూడ, ఏప్రిల్ 21, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ టి.వెంకట రమణ అధ్యక్షతన ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ లో 2023-24 డిగ్రీ ప్రథమ సంవత్సరానికి గాను ప్రవేశం పొందిన విద్యార్థులకు అభ్యాసక పరిచయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉత్తమ స్థానాలలో కొనసాగుతున్నారని అన్నారు. కోఆర్డినేటర్ యన్. కోటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రేడ్ రావడంతో పాటు ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలను సాధిస్తుందన్నారు.క్యూఆర్ కోడ్ తో టెక్నాలజీ కలిగిన సర్టిఫికెట్స్ ను అందజేస్తుందనీ , ఈ విద్యాలయంలో ఉన్నత చదువులు చదివి అనేక ఉపాధి అవకాశాలను పొందుతున్నారని అన్నారు.లెర్నింగ్ సపోర్ట్ సెంటర్,విశ్వవిద్యాలయ కార్యకలాపాలు , ఫిజికల్ గా , ఆన్ లైన్ లో తరగతులు, కోర్సుల వివరాలు, సెమిస్టర్ విధానంలోపరీక్షలు , నమూనా పరీక్షా మోడల్ పేపర్స్, ప్రాక్టికల్స్, యూనివర్సిటీ యూట్యూబ్ క్లాసులు , ఆడియో క్లాసుల గూర్చి అవగాహన కల్పిస్తూ వాటిపైన విద్యార్దులు కూడా అవగాహన పెంచుకోవాలని తెలియజేశారు.విద్యార్థులు అభ్యాసక పరిచయ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ ఈ రామిరెడ్డి, కౌన్సిలర్స్ పి. ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు , అహ్మద్ పాషా ,లక్ష్మణ్, వెంకన్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా నగదు పట్టివేత

తిరుమలగిరి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మండల కేంద్రంలోని ఈదుల పర్రె తండా వశిష్ట స్కూల్ వద్ద పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద ఇద్దరు వ్యక్తుల నుండి ఆరు లక్షల 29 వేల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేశామని ఎస్సై కే సత్యనారాయణ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పాలకుర్తి గ్రామానికి చెందిన చిట్యాల వెంకన్న జాజిరెడ్డిగూడెం కారులో వెళుతుండగా అతని వద్ద ఒక లక్ష 30 వేల రూపాయలు మరియు గుండాల నుండి తిరుమలగిరి కి వస్తున్న పట్ల రమేష్ నుండి 4 లక్షల 99 వేల రూపాయల నగదును పట్టుకున్నామని ఎస్సై తెలిపారు మొత్తం ఆరు లక్షల 29 వేల రూపాయలను ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తుండగా ఎఫ్ ఎస్ టి డబ్బులను స్వాధీనం చేసుకొని అప్పగించారని అన్నారు పట్టుకున్న వారిలో అధికారులు చెక్ పోస్ట్ టీం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గోపి నాయక్ హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య కానిస్టేబుల్ సైదులు అసిస్టెంట్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

